ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ, రాజ్యసభల్లో నీట్ అంశంపై గందరగోళం చెలరేగడంతో ఉభయసభలు సోమవారానికి వాయిదా పడ్డాయి.
2. రేపు ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ, విదేశాలలోని ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకుంటారు.
3. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA ఇటీవల రద్దు చేసిన NCET, జాయింట్ CSIR-UGC NET, UGC-NET జూన్ 2024 పరీక్షల సవరించిన తాజా తేదీలను ప్రకటించింది.
4. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిన్న సాయంత్రం ఒక గ్లాస్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడులో ఐదుగురు చనిపోయారు. 14 మంది గాయపడ్డారు.

-------------------------------

**LOK sabha**

నీట్ పరీక్షల అవకతవకలపై గందరగోళం మధ్య లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో చర్చలు అసంపూర్ణంగా ముగిశాయి. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై నిన్న లోక్ సభ విపక్షాలు నిరసన

తెలిపారు. స్పీకర్ ఓంబిర్లా 13 మంది మాజీ లోక్ సభ సభ్యుల సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. అనంతరం ప్రతిపక్ష నేత రాహుల్  గాంధీ నీట్ పరీక్ష అంశం యావత్త దేశానికి చాలా ముఖ్యమైందని అంటూ వాయిదా తీర్మానాన్ని అనుమతించాలని కోరారు. దీనిపై ఓంబిర్లా మాట్లాడుతూ.. మొదట రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై   చర్చ చేపట్టవలసి ఉందని అన్నారు. ఆ సమయంలో గందరగోళం చెలరేగి సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. అనంతరం నీట్ పరీక్షల అంశంపై చర్చించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను తిరస్కరించిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, కాంగ్రెస్, తదితర ఇతర ప్రతిపక్షాలు సభ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. దీనిపై విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తవచ్చని ఆయన అన్నారు. దీంతో గందరగోళం నెలకొనడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు.

**NSD**

------------------------------

**RAJYA SABHA**

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్షాల వాగ్వాదం మధ్య రాజ్యసభ నిన్న చర్చ చేపట్టింది. ఈ వాగ్వాదం నీట్ పరీక్ష అంశం కేంద్రంగా జరిగింది. చర్చకు మొత్తం 21 గంటల సమయం కేటాయించారు. చర్చను ప్రారంభించిన బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో

ఎన్డీఏకే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. మూడో ప్రయత్నంలో లోక్‌సభలో మూడు అంకెల మార్కులను సాధించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ ఎంపీ విమర్శించారు. గ్రేట్ బ్రిటన్‌ను మించి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని త్రివేది అన్నారు. బీజేపీ మరో ఎంపీ రాకేష్ సిన్హా మాట్లాడుతూ... కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీ గోల బాబురావు ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ J&Kలో ఆర్టికల్ 370 రద్దుకు అనుకూలంగా ఉండే వారని అన్నారు. ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షంగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సూచీలు తక్కువగా ఉన్నాయని, ప్రత్యేక హోదా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుందని బాబురావు అన్నారు. చర్చ అసంపూర్ణంగా ముగిసింది.

**NSD**

-------------------------

**PM ANTONIO COSTA**

యూరోపియన్ కౌన్సిల్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆంటోనియో కోస్టాకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఆయనతో కలిసి సన్నిహితంగా పని చేసేందుకు ఎదురుచూస్తున్నట్లు నరేంద్రమోదీ తమ సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**CIVIL AVIATION DELHI AIRPORT**

ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తాత్కాలికంగా టెర్మినల్ టీ1 ను మూసివేసిన నేపథ్యంలో ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ చూడాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అధికారులను కోరారు. తమ మంత్రిత్వశాఖకు చెందిన కీలక అధికారులతో ఉన్నత సమావేశం నిర్వహించిన ఆయన విమాన చార్జీలు పెరగకుండా చూడాలని ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా విమానాశ్రయంలోని టెర్మినల్ టీ1లో పైకప్పు కూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా నలుగురు గాయపడ్డారు. ప్రయాణీకుల సౌకర్యార్థం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వార్ రూం ఏర్పాటు చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా అన్ని విమానయాశ్రయాల నిర్మాణ భద్రతపై 2 నుంచి 5 రోజుల్లో తనిఖీలు నిర్వహించాలని భారత విమానాశ్రయాల సాధికార సంస్థ ఆదేశించింది. ఈ నివేదికను కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖకు సమర్పించనున్నారు.

**NSD**

----------------------------

**PM - ‘Mann Ki Baat’ :**

రేపు ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకుంటారు. ఇది ప్రతి నెల రేడియో కార్యక్రమంలో భాగంగా ప్రసారమయ్యే 111వ సంచిక. నరేంద్రమోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా

బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రసారమయ్యే తొలి మన్ కీ బాత్ సంచిక ఇదే. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్ ద్వారా న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారమవుతుంది. ఎఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పిఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్ ఛానెళ్ళలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. మన్ కీ బాత్ హిందీ ప్రసంగం ప్రసారమైన వెంటనే అన్ని ప్రాంతీయ భాషల్లో ఆకాశవాణి అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------

**AMARNATH JI PILGRIMAGE**

జమ్మూ కాశ్మీర్ లోని అమర్ నాథ్ జీ పవిత్ర గుహ పుణ్యక్షేత్రానికి 52 రోజుల సుదీర్ఘ వార్షిక తీర్థయాత్ర ఈ ఉదయం కాశ్మీర్ లోయలోని పహల్గామ్ బల్తాల్ మార్గాల నుండి గట్టి భద్రత మధ్య ప్రారంభమైంది. ఆగస్టు 19వ తేదీ శ్రావణ పూర్ణిమ నాడు ఈ యాత్ర ముగియనుంది. ఈ ఏడాది యాత్ర సజావుగా సాగేందుకు కేంద్రపాలిత ప్రాంత పరిపాలన విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

**NSD**

------------------------

**SRI LANKA-INDIANS ARRESTED**

శ్రీలంకలో పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ఆర్థిక కుంభకోణానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై 137 మంది భారత పౌరులను శ్రీలంక పోలీసులు అరెస్టు చేశారు. కొలంబో శివారు ప్రాంతాలైన మడివేలా, బత్తరముల్లా, పశ్చిమ తీర పట్టణం నెగోంబో నుండి భారతీయ పౌరులను గురువారం అరెస్టు చేశారు. నేర దర్యాప్తు విభాగం (సిఐడి)

ఏకకాలంలో దాడులు నిర్వహించి 158 మొబైల్ ఫోన్‌లు, 16 ల్యాప్‌టాప్‌లు, 60 డెస్క్‌టాప్ కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికార ప్రతినిధి ఎస్ఎస్‌పి నిహాల్ తల్లువా తెలిపారు. సోషల్ మీడియా ఇంటరాక్షన్‌ల కోసం నగదు ఇస్తామని అంటూ వాట్సాప్ గ్రూప్‌లోకి ఆకర్షించబడిన బాధితుడి ఫిర్యాదు ఆధారంగా వారిని అరెస్టు చేశారు.

**NSD**

--------------------------

**NTA-UGC NET**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ NTA ఇటీవల రద్దు చేసిన NCET, జాయింట్ CSIR-UGC NET, UGC-NET జూన్ 2024 పరీక్షల సవరించిన తాజా తేదీలను ప్రకటించింది. NCET 2024 పరీక్ష జూలై 10న, జాయింట్ CSIR-UGC NET జూలై 25-27 తేదీలలో జరుగుతుందని, UGC-NET జూన్ 2024 పరీక్ష ఆగస్టు 21, సెప్టెంబర్ 4 మధ్య నిర్వహించనున్నట్లు NTA ప్రకటించింది. తదుపరి సమాచారం కోసం అభ్యర్థులు తమ అధికారిక వెబ్‌సైట్ www.nta.ac.inని సందర్శించాలని NTA సూచించింది. ఆల్ ఇండియా ఆయుష్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 షెడ్యూల్ ప్రకారం జూలై 6న జరుగుతుందని ఎన్ టీఏ తెలియజేసింది.

**NSD**

----------------------------

**REV TELANGANA-EXPLOSION**

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిన్న సాయంత్రం ఒక గ్లాస్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడులో ఐదుగురు చనిపోయారు. 14 మంది గాయపడ్డారు.

గాయపడ్డవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కంప్రెసర్ ఫర్నేస్ లో గ్యాస్ ఒత్తిడి వల్ల పేలుడు జరిగి భారీ మంటలు చెలరేగాయని అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.  సహాయ రక్షణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఘటన పట్ల ద్రిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక ప్రాంతాల్లో విపత్తు నిర్వహణ ప్రణాళికలను భద్రత పరిస్థితిని క్షుణ్ణంగా సమీక్షించాలని కోరారు.

**NSD**

-----------------------

**డి.శ్రీనివాస్ కన్నుమూత**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన డి.శ్రీనివాస్ ఈరోజు తెల్లవారుజామున 3 గంటలకు గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

**PTC**

-----------------------

**MANGOLIA POLL RESULT**

మంగోలియాలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధికార మంగోలియన్ రిపబ్లిక్ పార్టీ విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రధానమంత్రి ఒయున్ ఎర్డేన్ లుసన్నామ్ స్రాయ్ మాట్లాడుతూ.... ప్రాథమిక ఫలితాలలో తమ పార్టీ 126 స్థానాలకు గాను 68 స్థానాల్లో విజయం సాధించిందన్నారు.

**NSD**

---------------------------------

**SWATI** **MP-I** **29.06.2024**

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM tomorrow. It will be the 111$^{th}$ episode of the monthly radio programme. It will also be the first episode after Mr Modi assumed charge of the Prime Minister for the third consecutive time. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. <><><>

**CB/0450 HRS**

**SWATI:AASHISH** **MP-I** **29.06.2024**

**AMARNATH JI PILGRIMAGE**

The 52-day long annual pilgrimage to holy cave shrine of Shri Amaranth ji commenced this morning from both Pahalgam and Baltal routes in Kashmir valley amid tight security. The Yatra will come to an end on 19th of August on the auspicious occasion of Shravan Purnima. The Union Territory Administration has made elaborate security arrangements to ensure smooth conduct of the yatra this year. More from our Srinagar

Correspondent:

**SWATI MP-I 29.06.2024**

**CIVIL AVIATION-DELHI AIRPORT**

In the wake of temporary closure of Terminal T1 of IGI Airport in Delhi due to roof collapse amid heavy rainfall, Union Minister for Civil Aviation Rammohan Naidu has asked all airlines to maintain fare stability to avoid passenger inconvenience
during the ongoing situation. An advisory has also been issued all airlines to ensure that this situation does not lead to a steep increase in airfare.

One person lost his life and four others were injured after the collapse of the canopy of Terminal-1 of Delhi airport due to heavy rainfall in the National Capital yesterday.

Union Minister Naidu convened a high-level review meeting with key officials in which some important decisions were taken to address the ongoing situation. He emphasized that passenger safety and convenience are of the utmost priority of the government. The Ministry, along with all related agencies, is working tirelessly to ensure a swift resolution to the current challenges and to enhance the overall safety standards of our airports.

**CB/ANAND/SUPARNA/0405 HRS**

**S N DAS::MS NP-I 28.06.2024**

**NTA-UGC NET**

The National Testing Agency (NTA) today announced fresh dates for the recently cancelled NCET, Joint CSIR-UGC NET and UGC-NET June 2024 cycle examinations. In a notification issued today, the NTA announced that the NCET 2024 will be held on July 10, Joint CSIR-UGC NET on July 25-27 while the UGC-NET June 2024 cycle exam will be held between August 21 and September 4. The NTA has advised the candidates to visit its official website www.nta.ac.in for further information. It also said that the All India Ayush Post Graduate Entrance Test 2024 will be held as per its actual schedule on July 6.

**<><>IANS/NTA/0230 HRS**

**SANJIO EP I**

**28.6.24**

**PM ANTONIO COSTA**

Prime Minister Narendra Modi today congratulated Antonio Costa on being elected as the next President of the European Council. In his message, Mr Modi said he is looking forward to working closely with him to advance the India-EU Strategic Partnership to greater heights.

**<><>Suparna/2058 hrs**

**S N DAS::MS NP-II 28.06.2024**

**SRI LANKA-INDIANS ARRESTED**

In Sri Lanka, as many as 137 Indian nationals have been arrested by police for alleged involvement in a large-scale online financial scam across multiple locations. According to Sri Lankan newspaper Daily Mirror, the Indian nationals were arrested on Thursday from the Colombo suburbs of Madiwela and Battaramulla and the western coastal town of Negombo. Police Spokesman SSP Nihal Thalduwa said the Criminal Investigations Department (CID) conducted simultaneous raids, leading to the seizure of 158 mobile phones, 16 laptops, and 60 desktop computers. The crackdown follows a complaint from a victim who was lured into a WhatsApp group promising cash for social media interactions.

**<><><>VARIOUS SOURCES/0210 HRS**

**SWATI MP-II**
**29.06.2024**

**MONGOLIA POLL RESULT**

Mongolia's ruling party, the Mongolian People's Party (MPP), declared victory in the Parliamentary elections. Speaking to media, MPP Chairman and Prime Minister Oyun-Erdene Luvsannamsrai said, according to preliminary results, his party won at least 68 out of a total 126 seats in the Parliament. Official results of the parliamentary elections are expected to be announced after all paper ballots are counted by hand to prevent

misrepresentations and disputes associated with voting machines.

The elections was conducted under a mixed electoral system, with 78 legislators elected through majority representation and 48 through proportional representation. The Asian country's Parliament operates under a unicameral system with a four-year term. <><><>

SSB/IANS/0615

**RAJYA SABHA**

The Rajya Sabha today took up discussion on the Motion of thanks to the President’s address to the joint sitting of both the Houses. The House also witnessed adjournments over the issue of alleged irregularities in NEET- UG.

During the discussion on the Motion of Thanks BJP attacked the Congress in the House s
aying the Constitution always came under attack whenever it was in power and cited several instances, including the "changes" made in the Preamble.

Initiating the discussion on the Motion of Thanks to the President's address, BJP MP Sudhanshu Trivedi said the Congress is now talking about protecting the Constitution but it had always "disrespected" it in letter and spirit.

On the Congress assertion that Prime Minister Narendra Modi cannot be compared with Jawaharlal Nehru, Trivedi said he agrees that the two cannot be compared as Modi was chosen unanimously as Prime Minister candidate while Nehru was "not an unanimous choice".

His speech was repeatedly disrupted by sloganeering by opposition members amid two adjournments in the House.

When the House met at 11 AM for the day's business, opposition members started creating an uproar and entered the Well of the House demanding an immediate discussion on the issue of alleged irregularities in the pre-medical entrance examination NEET.

Rajya Sabha Chairman Jagdeep Dhankhar did not approve notices given by the members from the opposition benches under a rule to suspend listed business of the day and hold discussion on the NEET issue.

Leader of Opposition Mallikarjun Kharge urged the Chairman to accept the demand for a discussion.

However, Chairman Dhankhar did not agree, and asked BJP leader

Sudhanshu Trivedi to initiate the discussion on motion of thanks to the President's address.

As Trivedi started his speech, several opposition members trooped into the Well of the House raising slogans. They were also demanding the resignation of the Union Education Minister.

Mr Dhankhar asked the opposition members standing in the Well to return to their seats. But the opposition did not relent, leading to adjournment of the proceedings till 12 noon.

When the House reassembled at 2 PM, the opposition members again demanded a discussion over alleged irregularities in the conduct of NEET.

YSR Congress MP Gola Babu Rao praised the BJP-led government for abrogating Article 370 in Jammu and Kashmir. He said architect of the Indian Constitution Dr. B.R. Ambedkar was in favour of abrogation of article 370 in J&K. He also asked Chief Minister of Andhra Pradesh and TDP chief Chandrababu Naidu to demand for special category status to Andhra Pradesh as he is also an alliance partner in the National Democratic Alliance. He said Andhra Pradesh lacks on development indices and according special status would help in overall development of the state. Kavita Patidar, Krishna Lal Panwar, Dr. Bhim Singh, Dr. Anil Bonde, Ram Chander Jangra of BJP and others participated in the discussion. However the discussion remained inconclusive.

{<><><>}

**LOK sabha.**

The proceedings of the Lok Sabha were adjourned for the day as the opposition demanded a discussion on the alleged irregularities in the conduct of the medical entrance examination NEET.

As soon as the House met, opposition members were on their feet seeking the acceptance of an adjournment motion to suspend all business and discuss matters related to the National Eligibility-cum-Entrance Test (NEET).

However, Speaker Om Birla said he would first take up the obituary references of 13 former members, including ex-Lok Sabha speaker and ex-Maharashtra Chief Minister Manohar Joshi.

When the obituary references were over, the opposition members were on their feet again.

Leader of Opposition Rahul Gandhi said the NEET issue is very important for the whole country and they want a dedicated discussion in the House on it and the adjournment motion should be accepted, he said.

However, the speaker said that he could not allow it as the House was

about to take up the discussion on the Motion of Thanks on the President's address to the Joint Sitting of both the Houses of Parliament on Thursday.

As the uproar continued, the Lok Sabha Speaker adjourned the House till 12 noon.

When the Lok Sabha was reassembled at 12 noon, opposition members continued with their demand for a discussion on matters related to the National Eligibility cum Entrance Test (NEET).

Speaker Om Birla as well as Parliamentary Affairs Minister Kiren Rijiju told opposition members that they can discuss the matter during the course of the Motion of Thanks on the President's address.

Mr Rijiju assured the opposition that the Government will answer any issue that come up during the discussion Motion of Thanks.

As members continued with sloganeering, Birla said the people have elected members to this House so that they can raise and discuss issues, and not disrupt the proceedings.

As the House continued to witness uproar, Birla adjourned the proceedings till Monday.

Amid din, S K Nurul Islam of TMC took oath as a Lok Sabha member.

**SWATI:AASHISH MP-I**
**29.06.2024**

**REV TELANGANA-EXPLOSION**

In Telangana, at least five persons died and 14 others were injured after a blast **in a glass factory at** Shadnagar area in Ranga Reddy district last evening. The injured workers have been shifted to nearby hospitals for treatment. **The pressure of gas in the compressor furnace is suspected to have led to the blast leading to a massive fire.**

Chief Minister Revanth Reddy expressed grief over the loss of lives in the incident, and directed the concerned department to work together in a coordinated manner to carry out the relief work.

Expressing shock over the incident, BRS working president KT Rama Rao appealed to the state government to immediately conduct a thorough safety audit and review disaster management plans in all industrial areas to prevent such incidents. <><><>

**M.S LAKSHMI/HYDERABAD/MAIL/0632 HRS**